కాంగ్రెస్ పార్టీకి క్షమాపణ చెప్పిన చంద్రశేఖర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్‌నగర్ పట్టణంలో గత మూడు రోజుల క్రితం కొంతమంది కార్యకర్తల ఆవేదనతో పార్టీకి వ్యతిరేకంగా నిరసన చేసిన ందుకు క్షమాపణ చెప్తున్నానని మహబూబ్ నగర్ అసెంబ్లీ యువజన విభాగం అధ్యక్షులు చంద్ర శేఖర్ తెలిపారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్థానిక శాసన సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ప్రజల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన వారందరికీ సముచిత స్థానం ఇచ్చి అందర్నీ కలుపుకోగలుగుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

సోమవారం | ఫిబ్రవరి 26, 2024 | www.navatelangana.com

స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా నాగభూషణం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా ఆదివారం పదవీ బాధ్యతలను నాగభూషణం స్వీకరించారు. వీరు సూర్యాపేట జిల్లాలో లాఅండ్ ఆర్డర్ డీఎస్పీగా పనిచేసి పార్లమెంట్ ఎలక్షన్ సందర్భంగా జరిగిన బదిలీలలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ వచ్చారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



బీజేపీ పాలనలో దళితులకు రక్షణ కరువు

- కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు ఏ రాములు



మహబూబ్ నగర్ : దేశంలో బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై దాడులు హత్యలు పెరిగి రక్షణ కరువైందని కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు ఏ రాములు అన్నారు. ఆదివారం కేవీపీఎస్ జిల్లా జర్నల్ బాడీ సమావేశము ఆత్మకూరు సత్యం అధ్యక్షతన సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు ఏ రాములు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. ఉత్తర భారత దేశంలో దళితులపై దాడులు హత్యలు దౌర్జన్యా లు పెరిగి పోయాయన్నారు. దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బీజేపీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనస్మృతినే రాజ్యాంగంగా మార్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. కావున గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు రాజ్యాంగానికి జరిగే ప్రమాదాన్ని వివరిస్తూ ప్రజల చైతన్యం చేస్తూ మార్చి ఒకటి నుండి 20 వరకు క్యాంపెయిన్ చేయాలన్నారు. జిల్లాస్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహించాలని కోరారు. ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతుల సందర్భంగా కుల వ్యవస్థ అంటరానితానికి వ్యతిరేకంగా కార్యక్రమం నిర్వహించాలని కోరారు. కార్యక్ర మంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం మాణిక్యం రాజు లు మాట్లాడుతూ మహనీయుల జయంతి సందర్భంగా మెడికల్ క్యాంపు శ్రమదానాలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు మార్చి8 నా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల హక్కులపై మండల స్థాయిలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి ఆదివిష్ణు జిల్లా నాయకులు లక్ష్మీదేవి, బాలరాజు,నాగరాజు, టంకర రాములు, పాతూరు వేణు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలు ఏకమైతేనే రాజ్యాధికారం



మహబూబ్ నగర్ : బీసీలు ఏకమైతే రాజ్యాధికారం తెచ్చుకోవచ్చని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కార్యాలయంలో బీసీ సేన జిల్లా అధ్యక్షులు బాలస్వామి ఆధ్వర్యంలో మహబూబ్ గర్ పార్లమెంటు స్థాయి బీసీ సేన ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీసీలను అన్ని రాజకీయ పార్టీలు కులాలుగా విడదీసి ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయి తప్ప అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి బీసీ జపం చేయడం తప్ప బీసీలకు చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించడం లేదని,సంపద సృష్టిలో, ప్రజాస్వామ్య నిర్మాణంలో ముందున్నబీసీల బాగోగులు పట్టించుకోని పార్టీల జెండా మోయాల్సిన అవసరం బీసీలకు లేదని అన్నారు. బి సి సేన నాయకులందరూ గ్రామస్థాయి నుండి బీసీ చైతన్య సదస్సులు నిర్వహించి ప్రజలలో రాజకీయ చైతన్యం తేవాలని సూచించారు.వచ్చే పార్లమెంటు ఎన్నికలలోమహా బూబ్ నగర్ పార్లమెంటు సీటు బీసీలకు కేటాయించాలని, బీసీలకు సీటు కేటాయించిన పార్టీకి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు బాలస్వామి, బీసీ సంక్షేమ సంఘము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరాటే ఎత్తినే చెన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, నారాయణ పేట్ జిల్లా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగొల్ల నరసింహులు యాదవ్, బీసీ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు సె లేటి వెంకటేష్, ఉమ్మడి జిల్లా నాయకులు, భానుచందర్, ఆంజనేయులుయాదవ్, అడ్వకేట్ గిరిధర్ గౌడ్, భానుచందర్, రామస్వామి,గొడుగు నరసింహులు, బాలస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వెంకన్న రథోత్సవం



మహబూబ్ నగర్ : లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఆదివారం తెల్లవారుజామున నిర్వహించిన రథోత్సవానికి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంధర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రథోత్సవాన్ని ప్రారంభించారు. అంతకు ముందు మణ్యంకొండ దేవాలయ అర్చకులు మరియు ఆలయ చైర్మెన్ అలహరి మధుసూదన్ శర్మ ఎమ్మెల్యే గారికి స్వాగతం పలికారు. గర్భాలయం నుంచి రథం వరకు ఊరేగింపుగా స్వామి వారి ఉత్సవ విగ్రహాలు తీస్కొని వచ్చి అద్భుతంగా అలంకరించిన రథంపైన స్వామివారిని కూర్చోబెట్టి అలంకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రవి గుగులోత్, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తో కలిసి భూదేవి శ్రీదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథం లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, శ్ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కొలిచి మొక్కిన వారికి కొంగుబంగారంగా స్వామి వారు భక్తులను అనుగ్రహి స్తున్నా రన్నారు. బ్రహోత్సవాల సందర్భంగా అధికారులు, ఆలయ కమిటి సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో మహబూబ్ నగర్ మున్సిఫల్ చైర్మెన్ ఎ. ఆనంద్ గౌడ్, ఆలయ ఇఓ శ్రీనివాస రాజు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లు నర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు గోవింద్ యాదవ్, ధర్మాపూర్ నర్సింహారెడ్డి,పోతన్ పల్లి మోహన్ రెడ్డి, అనిల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ - జడ్చర్ల

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణ సమీపంలోని కావేరమ్మపేటలో శనివారం రాత్రి చోటుసుకున్నది.ఎస్సై చంద్రమోహన్ వివరాల ప్రకారం.. జడ్చర్ల నుంచి హైదరాబాద్ వెళ్లే మార్గంలో అర్‌అండ్ బీ అతిథి గృహం సమీప ంలో బైక్ పై వస్తున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది.దీంతో అక్కడిక్కడే వ్యక్త మృతి చెందినట్టు తెలిపారు. మృతుడు వనపర్తి జిల్లా చంద్రశేఖర్‌గా గుర్తించారు.పోలీసులు కేసు నమోదు చేశారు.

వలస బాటలో

గిరిపుత్రులు

పాలమూరు

కష్టాలు మొదటికొచ్చాయి. పది సంవత్సరాల క్రితం ఉమ్మడి జిల్లా నుంచి 14 లక్షల మంది వలసలు పోయేవారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత వలసలు తగ్గాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ప్రస్తుతం జిల్లా పరిస్థితులు ఎలాగున్నా గిరి ప్రాంతంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. అచ్చంపేట కొల్లాపూర్ ఏజెన్సీ ప్రాంతంలో చెరువులన్నీ అడుగంటాయి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా రావలసిన నీళ్లు జనవరి మొదటి వారానికే నిలిచిపోయాయి. ఈ ప్రాంతంలో పంట పొలాలు సాగునీరు లేక ఎండి పోతున్నాయి.లక్షలు ఖర్చుపెట్టి సాగుచేసిన భూమిలో పెట్టుబడి సైతం రాకపోవడంతో ఈ ప్రాంతాల నుంచి ఏజెన్సీ వాసులు హైదరాబాద్ ముంబై వలస బాట పట్టారు.

- చెరువులు ఎండి భూగర్భ జలాలు తగ్గడంతో సాగునీరు కరువు
- ఉపాధి లేక ఏజెన్సీ వాసుల వలస బాట
- ఎండిపోతున్న వేరుశనగ వరి మక్క
- లింగాల లో ఎండిన 500 ఎకరాలు
- క్యాంపు గ్రామాల కష్టాలు వర్ణనాతీతం



నవతెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కృష్ణా నదికి సమీపంలో ఉన్న నల్లమల్ల అటవి ప్రాంతంలో చెంచులు గిరిజనులు ఎస్సీలు,బీసీలు కాల్వలు ,చెరువులు, బావులు కుంటల పరిధిలో భూములను సాగు చేసుకుంటున్నారు. గత ఖరీఫ్లో సైతం ఆశించిన స్థాయిలో వర్షాలు లేక దిగుబడి తగ్గి రైతులు అప్పుల్లో కూరుకపోయారు. పంటలు సాగుచేస్తే పెట్టుబడి సైతం చేతికి రాలేదు. అయితే కాల్వల ద్వారా సాగు చేస్తే రబీ లో నైనా దిగుబడి వస్తుందేమోనని రైతులు ఆశించారు. అచ్చంపేట,అమ్రాబాద్, పదర, లింగాల, రాయవరం తదితర 70 గ్రామాలల్లో వరి మిర్చి వేరుశనగ మొక్క వంటి పంటలు సాగు చేశారు. సాగు చేసిన పంటలు నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు పైగా వివిధ రకాల పంటలు ఎండు దశకు చేరుకున్నాయి. అచ్చంపేట కొల్లాపూర్ నాగర్ కర్నూల్ నియోజకవర్గాల పరిధిలోనే లక్ష ఎకరాలు పంటలు ఎండిపోయాయి. లింగాల మండలం రాయవరం గ్రామంలో పెద్ద కుంట చెరువు ఉంది. చెరువు పరిధిలో వంద ఇరవై ఎకరాల భూమి సాగు అవుతుంది. పెద్ద కుంట చెరువుకు దారారం చెరువు ద్వారా నీరు వస్తుంది. ఈ ఏడాది వర్షాలు లేక కాల్వ ద్వార పంట పొలాలకు సాగునీరు ఆగిపోయింది.దీనికి తోడు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే నీరు ఆగిపోవడంతో పంటలన్నీ ఎండి పోతున్నాయి. ఏజెన్సీ ప్రాంతం మైదాన ప్రాంతానికి ఎగువన ఉంది.ఈ ప్రాంతం గుట్టలతో కూడుకున్నది కాబట్టి భూగర్భ జలాలు సైతం పడిపోయాయి. సాగునీరు లేక ఏజెన్సీ ప్రాంతమంతా బీడు భూములుగా మారుతున్నాయి. రాయవరం గ్రామానికి చెందిన లింగస్వామి మూడు ఎకరాలలో వేరుశనగ వేశాడు.వ్యవసాయ పనుల కోసం లక్ష ఇరవై వేలు ఖర్చు అయింది. మూడు నెలల పాటు రావలసిన సాగునీరు నేల రోజులకే సాగునీరు నిలిచి పోయింది. దీంతో రైతుకు లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లింది. అదే గ్రామానికి చెందిన మహిళా రైతు బుచ్చమ్మ వేరుశనగ సాగు చేశారు. లక్ష యాభై వేలు ఖర్చు అయింది. పంట చేతికి రాక రెండు లక్షలు అప్పు అయ్యాయని తెలిపారు.మరో మహిళా రైతు శ్యామల రెండు ఎకరాలలో పల్లి మూడు ఎకరాలలో జొన్న సాగు చేశారు. పంట చేను ఏపుగా పెరుగుతున్న దశలో నీళ్ల లేకుండా పోయాయి. ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధి లేక తండాలు చెంచుపెంటలు గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. ఉపాధి కోసం హైదరాబాద్ ముంబై దుబాయ్ వంటి ప్రాంతాలకు వలస పోయి జీవనం కొనసాగిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఉండే గ్రామాలను పరిశీలిస్తే సగం ఆవాసాలు ఖాళీగానే కనిపిస్తాయి.





పంటలు ఎండి నష్టాల పాలయ్యాం

లింగుస్వామి, రైతు ,రాయవరం, లింగాల మండలం

ముందు నీళ్ల వస్తాయని అనుకున్నాము. పంటలు వేసిన తర్వాత ఆగిపోయాయి.భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు పనిచేయడం లేదు.వేసిన పంట చేతికి రాక నష్టం లక్షల్లో అయ్యింది. ప్రభుత్వం ఆదు కోకపోతే మరణమే శరణ్యం.

ప్రభుత్వమే ఆదుకోవాలి

అధికారుల మాటలు నమ్మి పంటలు సాగు చేసుకున్నాం. ముందే చెబితే సాగు చేసుకునే వాళ్ళం కాదు. ఎలాంటి సమాచారం లేకుండా నీళ్ల నిలివే య డంతో పంటలు ఎండిపోయాయి. ముఖ్య ంగా చేసిన అప్పులు తీర్చే దారి లేక వలస పోయే పరిస్థితి వచ్చింది.

శ్యామల, రాయవరం లింగాల మండలం

నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



నాగర్ కర్నూల్ జిల్లాలో లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయింది. చిన్నంబావి,పెంట్లవల్లి,లింగాల అచ్చం పేట వంటి ఏజెన్సీ ప్రాంతాలలో 75 వేల పంట ఎండి పోయినట్లు తెలుస్తుంది. అధికారులు ముందస్తుగా రైతు లకు అవగాహన కల్పించి ఉంటే సాగు చేసుకునే వాళ్ళు కాదు. సాగు చేసిన తర్వాత కాల్వలు నిలిపేస్తే రైతులు నష్టపోవడానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. వెంటనే అధికారులు స్పందించి పంట నష్టాన్ని పరిశీలించి పరిహారం చెల్లించాలి.

వర్ధం పర్వతాలు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, నాగర్ కర్నూల్

భవిష్యత్తు నిర్మాతలను తయారు చేసే బాధ్యత మనదే :ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

భవిష్యత్తు నిర్మాతలను తయారు చేసే బాధ్యత మనపై ఉందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. విద్యాయాత్రలో భాగంగా ఆదివారం సమీకృత జిల్లా అధికారుల సముదాయం, ఐడీడీసీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరిగిన విద్యా యాత్ర కార్యక్ర మంలో ఎమ్మెల్యే ఆత్మీయ కానుకను తన సొంత నిధులతో 2డి/3డి అనిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ప్రైవేటు పాఠ శాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు అందించి ఆయన మాట్లాడారు.అంతకుముందు అనిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ క్యూఆర్ కోడ్ ద్వారా వినియోగించే విధానాన్ని స్వయంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే స్వయంగా వివరించారు. భవిష్యత్తులో సెల్ ఫోన్ టీచర్ అయ్యే అవకాశం ఉంది అని, పాఠశాల విద్య తర్వాత ఎక్కువ శాతం ఆన్లైన్ ద్వారానే విద్య అభ్యసించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఇప్పుడు మీకు అందిస్తున్న టెక్నాలజీ ప్రపంచంలో ఎవరికీ లేదన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా లబ్ది పొందుతున్న మొదటి లబ్దిదారులు మహబూబ్ నగర్ విద్యార్థులే అని ఆయన చెప్పారు. పరీక్షలకు సమయం తక్కువగా ఉంది కాబట్టి ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను రివిజన్ కోసం ఉపయోగించుకోండి అని ఆయన చెప్పారు. విద్యార్థులను ఒత్తిడికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వారు సాధించే మార్కులు ప్రధానం కాదు అని, మూడు గంటల పరిక్ష లో వారి నైపుణ్యాన్ని ప్రద ర్శించే అవకాశం తక్కువ అని, అందుకే విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాన్ని వెలికి తీసి సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థి ని తయారు చేయాలి అని ఉపాధ్యాయులకు, తల్లి దండ్రులకు ఆయన సూచి ంచారు. ఇంటర్ విద్యాభ్యాసం కోసం సుదూర ప్రాంతాలకు పోవా ల్సిన అవసరం లేదని, మహబూబ్ నగర్ లో కూడా మంచి కళాశాలు ఉన్నా యన్నారు. రెండు సంవత్సరాల విలువైన సమయాన్ని జీవితంలో నష్ట పోకుండా ఇంటర్ విద్య ను ఇక్కడ తల్లి దండ్రుల సంరక్షణ లో ఉండి చదువుకుంటే ఒత్తిడి ని జయించవచ్చు అని ఆయన చెప్పారు. సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థి మలావత్ పూర్ణ, క్రీడాకారిణి పివి సింధు, లాంటి వారిలాగా విద్యార్థులను మీ పాఠశాల నుంచి కూడా తయారు చేయడం లో దృష్టి పెట్టాలని ఆయన సూచి ంచారు.అనంతరం విద్యార్థులకు 2డి,3డి అనిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సియంఒ బాలు యాదవ్, ఎయంఒ శ్రీనివాస్, హన్వాడ మండల ఎంఇఒ రాజు నాయక్, తెలంగాణ స్కూల్స్ రికగ్నిషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు వంశీ మోహన్ రెడ్డి, సభ్యులు లక్ష్మణ్ గౌడ్, నరేంధర్ జీ, కృష్ణయ్య,,రిషివెంకటయ్యమోహన్ రెడ్డి విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెయిన్‌బోలో ఘనంగా పేరెంట్ స్పోర్ట్స్ ఫెస్ట్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని రెయిన్ బో ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థుల తల్లి దండ్రులతో ఆటలు కరస్పాండెంట్ డాక్టర్ మధు సూదన్ రెడ్డి నిర్వహించామని తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ నేడు ఉన్న మనుషుల యాంత్రిక జీవితంలో నిత్యం బిజీబిజీగా ఒత్తిడితో గడుపు తున్న కుటుంబ సభ్యులకు పెద్దలకు విద్యా ర్థులకు ఈ ఆటలు ఎంతో ఉల్లాసాని ఇస్తా యన్నారు. ఇక్కడ మహిళలకు, పురు షలకు ,భార్య భర్తలకు విడివిడిగా ఆటలు ఆడి స్తున్నట్లు వారు తెలిపారు. ఎక్కువమంది విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొని ఈ క్రీడలకు ఒక వాతావరణం కల్పించాలని తెలిపారు. అనంతరం గెలు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మమత, వైస్ ప్రిన్సిపాల్ నరేష్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య చేసుకున్న ఘటన నారాయణపేట జిల్లా మద్దూరులో ఆదివారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మద్దూరు గ్రామానికి చెందిన అనిత కొడుకు నరేందర్ (17). ఇంటర్ చదువుతున్నారు. కాగా శనివారం రాత్రి ఆలస్యంగా ఇంటికి రావడంతో తల్లి మందలించింది. దీంతో ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకున్నాడు. వెంటనే నారాయణపేట ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్టు వైద్యులు నిర్ధరించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

కార్మికుడికి ఎక్స్గ్రేషియా ప్రకటించాలి : సీఐటీయూ



నవతెలంగాణ- జడ్చర్ల

ప్రమాదవశత్తు చనిపోయిన కార్మికుడికి ఎక్స్గ్రేషియా ప్రకటించాలి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య తెలిపారు. పోలేపల్లి సెజ్ ఎవర్టోజన్ ఫార్మా కంపెనీ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికునికి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు.నాలుగు సంవత్సరాల పాటు ఎవట్రోజన్ కంపెనీలో పనిచేస్తున్నటువంటి పి చంద్రశేఖర్ (33) ,కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు మైనర్లు ఉన్నారని గుర్తు చేశారు. బీసీ (వడ్డెర)కుటుంబానికి చెందిన పేద కుటుంబీకులు అతని కుటుంబాన్ని యాజమాన్యం ఆదుకోవాలన్నారు. ఇండస్ట్రియల్ యాక్టు 1948 ప్రకారం కర్మకారాల్లో కార్మికుల భద్రత ప్రాణ రక్షణకు సంబంధించిన అంశాల గురించి ఆరోగ్యం సంక్షేమం కనీస అవసరాలు తీర్చగల స్థితి కల్పించడం గురించి ఫ్యాక్టరీల చట్టాన్ని 1940లో రూపొందించారు కార్మికులకు కనీస వసతులు కల్పించడం ఈ చట్టం లక్ష్యాలు కార్మికుల పని వేళలు సెలవులు ఓవర్ టైం చేస్తే అదనపు డబ్బులు ఇవ్వాన్నారు. గ్రా డ్యూటీ చట్టం 1972 ప్రకారం పూర్తి వేతనం ఇవ్వాలన్నారు. కంపెనీలు పెట్టేటప్పుడు ప్రభుత్వం 90శాతం రాయితీ కల్పిస్తుందని చేప్పి కేవలం 10 శాతం మాత్రమే యాజమాన్యం వహిస్తుందన్నారు. కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు భాగీ కృష్ణయ్య, బాధితునీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మొదటినుంచి పార్టీలో ఎంపీకి దక్కని గౌరవం

- కేటీఆర్ సభలో కనిపించని ఎంపీ.
- రైతు సమితి జిల్లా అధ్యక్షులు , మాజీ మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ అచ్చంపేట





ప్రస్తుతం నాగర్ కర్నూల్ టిఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ వి.రాములు కు భారత రాష్ట్ర సమితిలో మొదటినుంచి గౌరవం దక్కడం లేదు. టీడీపీ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యునిగా కేసీఆర్ అవకాశమిచ్చారు. గెలుపొ ందారు ప్రస్తుతం ఎంపిక కొనసాగుతున్నారు. కుమారుడు భరత్ ప్రసాద్ కల్వకుర్తి జడ్పీటీసీగా గెలుపొందారు. నాగర్ కర్నూలు జిల్లా జడ్పీ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వులకు కేటా యించడంతో భరత్ ప్రసాద్ తీవ్రంగా ప్రయత్నం చేశారు. రాములు తన కుమా రుడికి జడ్పీచైర్మన్ పదవి ఇవ్వాలని కేసీఆర్, కేటీఆర్‌ల దృష్టికి తీసుకెళ్లారు. జడ్పీ చైర్మన్ భరత్ ప్రసాద్ అంటూ పత్రికల్లో కథనాలు వెలుపడ్డాయి.రాత్రికి రాత్రి చైర్మన్ పదవి పేరు మారిపోయింది.అప్పటి అచ్చం పేట ఎమ్మెల్యే ఉన్న గువ్వల బాలరాజు, భరత్ ప్రసాద్ జడ్పీ చైర్మన్ కాకుండా అడ్డుకున్నాడని భరత్ ప్రసాద్ , ఎంపీ రాములు ఆరోపించారు. ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీలకు మధ్య తీవ్ర వివాదం నెలకొంటుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపీ రాములు సైలెంట్ గా ఉన్నారు. ఈయన వర్గం మొత్తం కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా సహకరి ంచినట్లు పట్టణంలో చర్చ జరిగింది. పట్టణంలో ఒకరోజు భరత్ ప్రసాద్ ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేశాడు. తన నియోజకవర్గంలో తన ఫోటో లేకుండా ఎలా ఫిక్స్ చేస్తారని గువ్వల బాల రాజు నేరుగా ఎంపీ రాములు కు ఫోన్ చేసి హెచ్చరించాడు. ఈ ఆడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అసెంబ్లీ ఎన్నికలు జరిగి మూడు నెలలు కావస్తుంది రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎంపీ రాములు అచ్చంపేటకు రాలేదు. ఆదివారం అచ్చంపేటలో పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. విషయనికి కూడా ఎంపీ రాములు హాజరు కాలేదు. తనకు ఆహ్వానం లేదు. అందుకే సమావేశానికి రావ డం లేదని సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా ఎంపీ రాములు పార్టీ మారుతున్నట్లు ప్రచారం ముమ్మా రంగా జరుగుతుంది. నాగర్ కర్నూల్ పార్ల మెంటు అభ్యర్థిగా ఏ పార్టీ అవకాశమిస్తే ఆ పార్టీ లోకి మారే అవకాశం ఉందని ఆయన అను చరులు, స్నేహితులు,పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఏ సమావేశంలో కనిపించని స్థానిక నేతలు.

ఆదివారం అచ్చంపేటలో భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్వహించిన సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ మాజీ చైర్మన్ తులసి రామ్ , కొందరు కౌన్సిలర్లు కనిపించలేదు.

అభివృద్ధి ఫలాలు అందించాలని వినతి



ఆత్మకూరు : ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణం నందు పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి,ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఆత్మకు రుకు అభివృద్ధి ఫలాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మకురును నియోజకవర్గం చేయాలని, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ , వంద పడకల సామర్థ్యం గల ఆసుపత్రిని అభివృద్ధి పరచాలని, పాలిటెక్నిక్ కళాశాల, గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి ఆత్మకూరు, జూరాల గ్రామం మీదుగా గద్వాల కు బ్రిడ్జి ఏర్పాటు చేయాలి ,సెటిల్ కోర్టు మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన సంఘ నాయకులు తులసిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ ,పట్టణ అధ్య క్షులు నల్లగొండ శ్రీనివాసులు ,మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి , టీ.అంజనేయులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఉండవల్లి : తాను చదివిన పాఠశాలలో స్నేహితులతో కలిసి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే విజ యుడు. ఆది వారం ఉండవెల్లి మండల కేంద్రంలోని మం డల పరిషత్ ఉన్నత పాఠ శాలలో 1994- 95 సంవత్సరం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విద్యార్థిగా స్థానిక ఎమ్మెల్యే విజేయుడు పాల్గొన్నారు. గురువులను ఘనంగా సన్మానించి తోటి స్నేహితులతో భోజన కార్యక్రమంలో పాల్పంచుకున్నారు. చదువుతున్న రోజుల్లో స్నేహితులతో కలిసి తిరగడం గురువులు చెప్పే విద్యాబోధనలపై ఆసక్తి ఉండేదని తెలిపారు పూర్వపు. పూర్వపు పదవ తరగతి విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజల రుణం తీర్చుకుంటా : ఎమ్మెల్యే



ఆత్మకూరు : మక్తల్ నియోజకవర్గ కేంద్రం సమీపం లోని సంగంబండ బ్యాలెన్స్ రిజర్వాయర్ లోయర్ లెఫ్ట్ కెనాల్ పనులు పునర్ ప్రారంభం సందర్భంగా ఆదివారం సంగంబండ రిజర్వాయర్‌ను పలువురు నాయకులు మీడియాతో సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..ఈ ప్రాంతం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, నియోజ కవర్గ ప్రజలకు గెలిపించుకున్న రుణం తీర్చుకుంటారని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఇప్పటివరకు పాలిటెక్నిక్ కళాశాల లేకపోవడం, బస్ డిపో, ఎలక్ట్రికల్‌సబ్‌స్టేషన్, ఫైర్‌స్టేషన్, తదితరవాటిని లేక పోవడం విచారకరమని అన్నారు. మక్తల్ నియోజకవర్గం దాదాపు 30 ఏళ్లు వెనక్కి పోయిందని అన్నారు. ఆత్మకూర్, అమర్ చింత, నర్వ మండలాలు కూడా వెనుకబడి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మక్తల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ,రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మంచి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. గతంలో ఉన్న నాయకులు ఎంపీని ప్రజలు ఎవరు గుర్తుపట్టడం లేరని పేర్కొన్నారు .సంగం బండ రూపు రేఖలు మారాలని, దీనిని పర్యాటక కేంద్రంగా విహారయాత్రగా చేద్దామని , దీని ఆలోచించే ముందుకు నడవాలని అందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్ ,వివిధ మండలాల కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా అధ్యక్షులు ప్రభుస్వామి
- మండల నూతన కమిటీ ఎంపిక...

మదనాపురం : రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని వనపర్తి జిల్లా అధ్యక్షులు ప్రభుస్వామి కోరారు. ఆదివారం మండలకేంద్రంలో వికలాంగుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మండల కేంద్రంలో వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అంత్యోదయకార్డులు ఉన్నవారికి రూ.6000 వేల రూపాయల పెన్షన్‌ను కేటాయించాలని వెల్లడించారు. డబుల్ బెడ్ రూమ్, ఉచిత కరెంటు, ఆర్టీసీలో ఉచితప్రయాణాలను కల్పించి వికలాంగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షురాలిగా నాగమ్మ, ప్రధాన కార్యదర్శిగా అజ్జకొలు చెన్నయ్య, ఉపాధ్యక్షులుగా మన్నెం, సహాయ కార్యదర్శి గా చిన్నరాయుడు, సలహాదా రులుగా మనెమ్మ, కోశాధికారిగా కొన్నూర్ మన్నెం, ప్రజానాట్య మండలి కళాకారులు వెంకటేష్‌తో పాటు కమిటీ సభ్యులుగా మనెమ్మ, చెన్నయ్య బాలకృష్ణ, నర్సమ్మ నీలన్న, పరుష రాముడు, మహేందర్, మనెమ్మ, చెన్నయ్య, నరసింహులు, రవి, కొండన్నలను ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి చెన్నయ్య వివరించారు. వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తూ అభివృద్ధికి పాటు పడతామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, ఆయా గ్రామాల వికలాంగులు, నాయకులు పాల్గొన్నారు.

గృహప్రవేశ వేడుకల్లో.. జెడ్పీటీసీ



మదనాపురం : మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కెళావత్ వెంకటేష్ నాయక్ గృహ ప్రవేశ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ మండల నాయకులతో హాజరై పూజలు చేశారు. అనంతరం వెంకటేష్ నాయక్ కూతురు పుట్టుచీరలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, మండల కో-ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మాజీ సర్పంచ్ శివశంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్, నాయకులు, యువకులు, గ్రామస్తులు ఉన్నారు.

చిరుజల్లులకే చిత్తడి..చిత్తడి

- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని నడిబొడ్డులోని పాత బస్టాండ్ చౌరస్తా చిన్న పిల్లల ఆసుపత్రి ముందర కొద్దిపాటి వర్షానికి నీరు నిలిచి చెరువులని, కుంటలని తలపిస్తాయి. ఆదివారం తెల్లవారుజామున కురిసిన కొద్దిపాటి వర్షానికి చిన్నపిల్లల నూరు పడకల ఆసుపత్రి ముందు నీరు నిలిచి ద్విచక్ర వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బందిగా మారింది. గత ప్రభుత్వంలో వేసిన రోడ్లు డ్రైనేజీలు లేక వర్షపు నీరు అలాగే నిలుస్తోంది. ఇందుకు సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం అని ప్రజలు వాపోతున్నారు. జిల్లా ఏర్పడిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయింది. రోడ్లు వేసే సమయంలో అధికారులు ఉన్నట్టా లేనట్టా అని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు. అదే మార్గాన ఎవరైనా మంత్రులు కానీ ఎమ్మెల్యే కానీ కలెక్టర్ కానీ వస్తుంటే వెంబడే నీటిని మున్సిపల్ సిబ్బంది నీటిని తొలగిస్తారు... లేనిచో నీరు అలాగే నిలిచి బురదమయంగా మారుతోంది. గత ప్రభుత్వంలో రోడ్లను వెడల్పు చేసినను పాత బస్టాండ్ దగ్గర ఒక డీసీఎం వచ్చిన రోడ్లు అటువైపు నుంచి ఎటువైపుకు వెళ్లడానికి ఆస్కారం లేకుండా కొద్దిసేపు అక్కడే ద్విచక్ర వాహనదారులు, పాదాచార్యులు ఆగవలసి వస్తున్న దుస్థితి జిల్లా కేంద్రంలో ఏర్పడింది. ఇందుకు సంబంధించిన అధికారులు తెలిసిన నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చౌరస్తాలో నాలుగు వైపులా ఎంత వెడల్పు ఉండాలి సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంకను కొన్ని షాపులు తొలగిం చాల్సి ఉన్నా. గత ప్రభుత్వంలో అధికారులు పట్టించుకోకపోవడం ఇందుకు నిదర్శనమని చెప్పవచ్చు. ఇకనైనా సంబంధిత అధికారులు పాత బస్టాండ్ దగ్గరచౌరస్తాలో రోడ్డును వెడల్పు చేసి పట్టణ ప్రజలు కోరుతున్నారు. నీరు నిలవకుండా డ్రైనేజీలకు వెళ్లే మార్గం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..
ద్విచక్ర వాహనదారుడికి గాయాలు

- మానవత్వం చాటుకున్న 108 సిబ్బంది

పెద్దమందడి : గుర్తుతెలియని వాహనం ఢీకొని.. ద్విచక్ర వాహనదారుడికి గాయాలైన సంఘటన కొత్తకోట మండల పరిధిలోని జాతీయ రహదారి 44 పై ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి పొద్దుటూరుకి ద్విచక్ర వాహనంపై బయలు దేరగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో షేక్ ఇమామ్ హుస్సేన్ కి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వారు 108 కి సమాచారం ఇవ్వగా కడుకుంట్ల అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ప్రభాకర్ పైలట్ రాఘవేంద్ర క్షతగాత్రునికి చికిత్స అందిస్తూవనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుని వద్ద ఉన్న రూ. 36 వేలు, పర్సు, ఐడీ కార్డులుడాక్టర్ మాళవికకు అందజేసి క్షతగాత్రుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బందిని పలువురు అభినందించారు.





నదులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

- పాలమూరు అధ్యాయన వేదిక ఎం. రాఘవచారి

క్రిష్ణా : కృష్ణ, భీమా నదుల సజీవతను, కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పాలమూరు అధ్యాయన వేదిక ఎం. రాఘవచారి అన్నారు. కృష్ణ మండలంలోని నది తీర ప్రాంత రైతులు నదిలో నీరు లేక పంటలు ఎండిపోతున్న సందర్భంగా ఆదివారం ఫోన్లో 'నవ తెలంగాణ'తో ఆయన మాట్లాడుతూ కృష్ణ , భీమా నది ఎగువన అనువైన చోటల్లా అటు కర్ణాటక ఇటు మహారాష్ట్ర ప్రభుత్వాలు బ్యారేజీలు, చెక్ డ్యాములు నీటిని కిందికి వదలని పద్ధతిలో నిర్మాణాలు చేపట్టడం వల్ల నదుల ప్రవాహం ఆగిపోతున్నాయనీ అన్నారు.ఈ సారీ వర్షాలు తక్కువ కురవడంతో ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకొని నీటిని నిర్వహించవలసిన పరిస్థితి ఉందని, అదే సమయంలో నది వెంట ప్రభుత్వ నిర్మాణం చేసిన చిన్న ఎత్తిపోతల పథకాలన్నీ పనిచేసేటట్లు చూడడానికి అవసరమైన చర్యలు కూడా ప్రభుత్వమే తీసుకోవాలని అన్నారు. ఆ ఎత్తిపోతల పథకానికి అవసరమైన నీటిని అందించే బాధ్యత కూడా ప్రభుత్వానిదేనని అన్నారు. నీటి నిర్బంధంతో సాగుకు నీళ్ల అందని పరిస్థితి దాపురించిందని, దీంతో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఈ పంటలను కాపాడవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదే సమయంలో ఈ మొత్తం వేసవి కాలం అంతా కూడా నది ఫ్లోను నిరోధించకూడదని, పర్యావరణ సూత్రాల ప్రకారం కూడా నదుల సజీవతను నిలువరించకూడదని,సజీవతను కాపాడకాపోతే పర్యావరణపరంగా తీవ్రమైన సంక్షోభం ఏర్పడుతుందన్నారు. దీన్ని కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు గమనించవలసిన అవసరం ఉందని అన్నారు. కృష్ణ, భీమా నదులు వాటి సజీవతను కోల్పోయినప్పుడు నది తీరంలో జీవించే పశువులు పక్షులు అవి కూడా చాలా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. నదుల సజీవతతో ఆయా ప్రాంతాల అభివృద్ధి ఆధారపడి ఉంటుందని అన్నారు. కృష్ణ తహసీల్దార్ , అగ్రికల్చర్ ఆఫీసర్ ఇది తమ సమస్యగా భావించి రైతుల పంటను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులపై కాల్పులు జరుపడం అమానుషం

- ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షుడు రాజన్న జిల్లా కార్యదర్శి హనుమంతు



ఆత్మకూరు : ఢిల్లీలో రైతులపై కాల్పులు జరపడాన్ని ఖండిస్తూ ఏఐపీకేఎస్, సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో అమరచింత అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ నిరసనకు బీ.చింతలన్న ఏఐపీకేఎస్ జిల్లా కార్యదర్శి అధ్యక్షత వహిస్తూ సందర్భంగా ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షుడు రాజన్న జిల్లా కార్యదర్శి హనుమంతు, పార్టీ డివిజన్ నాయకులు రాజు , పట్టణ కార్యదర్శి సామెల్ మాట్లాడుతూ.21 ఫిబ్రవరి 2024న ఢిల్లీలో... శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తూ...~ైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అడిగిన పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాలరైతులపై బీజేపీ పభుత్వం తమ పోలీసులతో కాల్పులు జరిపి. ఒక యువరైతు ప్రాణాలను బలి గొన్నదని, మిగతా రైతులను గాయాల పాలు చేసి, తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క రైతు ప్రభుత్వమని రైతు రాజ్యమే ధ్యేయమని ప్రగల్భాలు పలుకుతూ.. మరోపక్క అదే రైతులపై కర్కశంగా వ్యవహరిస్తూ లాఠీలు, తూటాలతో దేశానికి అన్నం పెట్టే రైతులను కాల్చి చంపి, గాయపరచడం దుర్మార్గమని, అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్టకు మోడీ నాయకత్వంలో పంపిన తలంబ్రాలను పండించింది రైతులే కదా!ఆ ధాన్యాన్ని రవాణా చేసింది కార్మికులే కదా! కనీసం బాలరాముని ప్రతిష్ట జరిగి నెల రోజులైనా గడవకముందే అదే రైతులపై, కార్మికులపై బీజేపీ ప్రభుత్వ పాలకులు దుర్మార్గంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. యువరైతు ను కాల్చి చంపి, మిగతా రైతులపై రబ్బర్ బుల్లెట్లు, లాఠీ చార్జీ చేసి గాయపరిచిన పోలీసులపై హత్యాయత్నం, హత్య తదితర కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, కాల్పుల్లో చనిపోయిన యువరైతు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,రైతు కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, గాయపడిన రైతులకు ఐదు లక్షలచొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్,ప్రజా సంఘాల నాయకులు చింతలన్న, మసు లమని, భక్తరాజ్, ఆంజనేయులు, జిల్లాని, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లురవికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలి

- కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య



పెద్దకొత్తపల్లి : ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తూ అందరిని కలుపుకుపోయి పిలిస్తే పలికే మల్లురవిగా పేరు తెచ్చుకున్న డాక్టర్ మల్లు రవికి నాగర్ కర్నూల్ పార్లమెంటు టికెట్ ఇవ్వాలని మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అత్యధిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో ఆయన కృషినివెలకట్టలేనిదని, పార్టీలో ఎన్ని అవకతవకలు ఉన్న అందర్నీ కలుపుకొని పోయి పెద్దన్న పాత్ర వహించి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఒక సామాన్య కార్యకర్తగా పని చేశారని పేర్కొన్నారు. అంతేకాక సీఎం రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా అండదండగా ఉంటూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. ఇన్ని అర్హతలు ఉన్న డాక్టర్ మల్లు రవికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అండర్ బ్రిడ్జీ భూమిపూజకు ఆహ్వానం



మదనాపురం : మండలంలోని ఎర్రగట్టు మైసమ్మ ఆలయ సమీపంలోని రామన్ పాడ్ రైల్వే గేట్ దగ్గర అండర్ ప్రాసెస్ బ్రిడ్జీ భూమిపూజ సోమవారం చేపడుతున్నట్లు వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్ టికెట్ బుకింగ్ క్లర్క్ ఖాలిద్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో జెడ్పీటీసీని కలిసిన ఆయన.. రైల్వే వంతెన నిర్మాణం కోసం చేపట్టే భూమి పూజకు రావాలని ఆహ్వానం పలికినట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

అన్నదానం

ధరూర్ : మండల కేంద్రలోని ఆంజనేయస్వామి దేవాలయంవద్ద శ్రీశైల మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక దేవి, ధరూర్ వీరభద్రస్వామి ఆశీస్సులతో శివస్వాముల అధ్వర్యంలో ఆదివారం అన్నదానం చేశారు. అంతకుముందు తెల్లవారుజామున స్వామివారి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, భక్తులు, గ్రామస్తులు దాదాపు 3 వేల మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోయ మల్లన్న (గురుస్వామి), దర్మల్లి, ధరూర్ రవి,చిన్న కిష్టన్న, సీతారాములు, మెడికల్ రవి, ఆంజనేయులు, జోళ్ల కిష్టన్న, బక్రరవి, గోపిరెడ్డి, జయన్న, గవ్వల సీతారామ్, మున్నా, కృష్ణ, శ్రీను, ఎరుకలి సవారన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాంటిస్సోరిలో స్కూల్ డే సంబురాలు



అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరీ పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామి రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలో విద్యార్థులు మొదట స్వాగతనృత్యం ప్రదర్శించారు. పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్, అకాడమిక్ ఎక్సలెంట్ బహుమతులను అందజేశారు. విద్యార్థినీవిద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలో పాల్గొని ప్రతిభ ను కనపరిచారు. ప్రదర్శించారు. ఈ సందర్భంగా చల్లా వెంకటరామి రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సృజనాత్మకత, నైతిక విలువలు కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత విజయాలు సాధిస్తారని, విద్యార్థులు పాఠశాలలో సమయాన్ని సద్వినియోగం చేసుకొని, జీవితాలను చక్కగా మార్చుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఒత్తిడిలేని విధంగా విద్యనందిస్తున్న మాంటిస్సోరీ పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనంతరం డైరెక్టర్ రవిప్రకాశ్ మాట్లాడుతూ చక్కటి చదువుతోపాటు, సృజనాత్మకను వెలికితీసే విధంగా పాఠశాల కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, ఈ విషయంలో తమపై నమ్మకాన్ని ఉంచిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు కూడా ప్రతిభను చూపించడానికి ప్రయత్నిస్తే వారికి తగిన ప్రోత్సాహం తమ నుంచి లభిస్తుందని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ పీ.నాగలక్ష్మి ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమాన్ని తిలకించి విజయవంతం చేసిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

బీజేపీని గద్దెదించితేనే సమస్యలు పరిష్కారం

- కొమ్ముల ప్రవీణ్ రాజ్



గట్టు : బీజేపీని ఓడ గోడితేనే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని కొమ్ముల ప్రవీణ్ రాజ్ అన్నారు. ఆదివారం గట్టు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు వాళ్లకు రావలసిన హక్కుల కోసం ధర్నా చేస్తే యువ రైతును కాల్చి చెపుతారా అని, చనిపోయిన రైతు శుభకరన్ సింగ్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని , వెంటనే రైతు మృతికి కారకులైన వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హర్యానా పోలీసులు సింగ్రుజింద్ సరిహద్దుల్లో చేసిన అతిచేష్టాలలో యువ రైతు చనిపోయాడని ఆరోపించారు. తమ న్యాయమైన సమస్యలు సాధన కోసం ఢిల్లీలో ఆందోళన చేస్తే ఓ యువ రైతును మోడీ మోడీ సర్కార్ కాల్చి చంపించిందని ఆరోపించారు. ఈ ఘటనతో బీజేపీ సర్కార్ రైతు వ్యతిరేక ప్రభుత్వమని నిరూపించుకుందన్నారు. మోడీ సర్కార్ పై ప్రజలు తిరగబడే రోజుల దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. తమ పంటలకు మద్దతు ధరను చట్టబద్ధం చేయాలని అడిగితే వారిని నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపడం ఏంటని ప్రశ్నించారు. చనిపోయిన యువ రైతు మరణానికి ప్రధాన మోడీ బాధ్యత వహించాలని, రైతుల డిమాండ్లను అంగీకరించాలని కోరారు. ఈ సమావేశంలో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సభ్యత నమోదు



ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కొనసాగుతున్నది. ఆది వారం మూలమల్ల గ్రామంలో వ్యయ సాయ కార్మికులు సభ్యత నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు మాట్లాడుతూ.. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘం వంతు కృషి చేస్తుందని , కనీస వేతనాల కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూలమల్ల వ్యవసాయ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

83 వైద్య శాఖ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న ఖాళీ పోస్టుల భర్తీకై కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, నాగర్‌కర్నూల్ వారి ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో 83కి పైగా ఉన్న వివిధ రకాల ఖాళీలు కలిగిన ఉద్యోగాలను ఒక సంవత్సరం కొరకు కాంటాక్ట్ పద్ధతిలో భర్తీ చేయుటకు ప్రకటన జారి చేశామని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు, తదితర వివరాలు www.nagarkurnool.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందవచ్చన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం, (ఐడీఓసీ) కొల్లాపూర్ ఎక్స్-రోడ్డు నాగర్‌కర్నూల్‌లో దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 26 నుంచి 28 సాయంత్రం 5గంటల వరకు (అన్ని పని దినాలలో) దరఖాస్తులు తీసుకోబడునని ఆయన తెలిపారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ నాగర్‌కర్నూలు జిల్లాలోని గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లను ఎలక్షన్ కోడ్ కారణంగా రద్దు కావడంతో ఈ పోస్టులతో సహా మరికొన్ని పోస్టులను జతపరుస్తు నూతనంగా మరొక నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు.

317పైన సబ్ కమిటీని ఆహ్వానిస్తున్నాం

నవతెలంగాణ-కందనూలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం డిసెంబర్ 6, 2023న అసంబద్ధంగా విడుదల చేసిన జీఓ నెం.317,46 రివ్యూకోసం రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడాన్ని పీఆర్‌టీయూ తెలంగాణ నాయకులు స్వాగతించారు. త్వరలోనే ఉద్యోగ ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపడానికి చేస్తున్న ప్రయత్నం పట్ల సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీనారాయణ, సాయి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారానికి మొదటి నుండి సంఘ వ్యవస్థాపకులు హర్షవర్ధన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.

టీఎన్‌జీఓ తాలూకా నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓ భవన్‌లో నిర్వహించిన నాగర్‌కర్నూల్ తాలూకా కార్యవర్గ ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సయ్యద్ నసీర్, కార్యదర్శిగా ఎం.సురేష్‌కుమార్, కోశాధికారిగా బి.యాదగిరి, అసోసియేట్ ప్రెసిడెంట్ కే.రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా శివానందరెడ్డి, డి.మురళి, ఎన్.లక్ష్మీకుమారి, సంయుక్త కార్యదర్శులుగా టి.చంద్రశేఖర్, ఎండీ.మాసూమ్, సి.రాధ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే.స్కైలాబ్, ప్రచార కార్యదర్శి డి.సుందర్ రెడ్డి, ఈసీ మెంబర్లుగా కే.జీతం ప్రతాప్ రెడ్డి, పి.హేమలత, ఎన్.భార్గవ్ సాగర్, వి.రజతమ్మలను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు భవాండ్ల వెంకటేష్, కార్యదర్శి ఆర్.లక్ష్మణ్, జిల్లా కోశాధికారి ఎండి.షర్ఫుద్దీన్, సంయుక్త అధ్యక్షులు, సత్యనారాయణ యాదవ్, సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, నాగర్‌కర్నూల్ యూనిట్ అధ్యక్షులు జె.రాఘవేందర్, కొల్లాపూర్ యూనిట్ అధ్యక్షులు జీకే.వెంకటేష్, జిల్లా, తాలూకా కార్యవర్గ సభ్యులు రెడ్డి రామ్, షేక్ కరీముల్లా, ఈశ్వరాన్న, బాలరాజ్, కరుణాకర్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి మహాభిషేకం



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భూనీల సమేత వెంకటేశ్వర స్వామి మహాభిషేకం, అలంకారం, శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మహా మంగళహారతి తీర్థప్రసాద వితరణ వేద ఆశీర్వచనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాఘవేంద్ర శర్మ ఉన్నారు.

వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం


- రథోత్సవాన్ని ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్‌లో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర్ల స్వామి దేవాలయంలో శనివారం స్వామివారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొని రథోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం రథోత్సవాన్ని వెంకటేశ్వర దేవాలయం నుంచి జమ్మిచెట్టు వరకు రథోత్సవం నిర్వహించారు. భక్తులు చెక్కభజన, కోలాటం, మహిళలు బొడ్డెమ్మలతో చుపరులను ఆకర్షించారు. ఈ రథోత్సవానికి హైదరాబాద్, వనపర్తి, నాగర్‌కర్నూల్, కోడేరు, కొల్లాపూర్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవుని తిర్మలాపూర్ మాజీ సర్పంచ్ సత్యం, మాజీ సింగిల్ విండో చైర్మన్ డి.బాలస్వామి, గంట్రావ్‌పల్లి మాజీ సర్పంచ్ పి.చిన్నయ్య ఎంపీటీసీ రవికుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులు దేవాల్ తిర్మలాపూర్ ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మట్టివాసన పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-కందనూలు

సమాజంలోని రుగ్మతల నిర్మూలనను ప్రతిబింబించిన కవిత్వమే "మట్టి వాసనన" అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పెబ్బేటి మల్లికార్జున్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నేషనల్ హైస్కూల్ పాఠశాలలో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ప్రయివేటు వైద్యులు లఘుచిత్రాల నిర్వాహకులు కవి యడవల్లి నాగరాజు రచించిన మట్టి వాసన కవిత్వ సంపుటిని సీనియర్ జర్నలిస్ట్ సాహిత్య అభిమాని కందికొండ మోహన్ ఆవిష్కరించారు. ఆవిష్కరణకు సంస్థ అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను, అంటరానితనం, మూఢనమ్మకాలు, రుగ్మతలను నిర్మూలించే కవిత్వం నాగరాజు రాశాడన్నారు. ఈ కవిత్వంలో అభ్యుదయ కవులు, విప్లవకవులు, దళితోద్యమ కవిత్వాలు ఎన్నో వచ్చాయన్నారు. అదే కోవలో వివిధ అంశాలపై యడవల్లి నాగరాజు తన కవిత్వంలో ప్రతిబింబించారన్నారు. సమాజ మార్పు కోసం అట్టడుగు వర్గాల జీవితాలను కవితా వస్తువులుగా తన అనుభవాలను జోడించి కవితలు రాశాడన్నారు. మానవీయ కోణంలో ఇంకా పదునైన కవితలతో ఆయన మరిన్ని రచనలు సమాజాన్ని మేల్కొలిపే చైతన్యగీతాలుగా కానసాగించాలని కోరారు. పుస్తక సమీక్షకులు సామాజిక ఉద్యమ కారుడు కవి ఎదిరేపల్లి కాశన్న మాట్లాడుతూ కవి నిరంతరం చైతన్యుడనేదానికీ ఉదాహరణ మన యడవల్లి నాగరాజు అని వృత్తికి ప్రవృత్తికి భిన్నంగా నాగరాజు గ్రామీణ వైద్యునిగా పనిచేస్తూనే కవిత్వాన్ని ఎంచుకోవడం అభినందనీయమన్నారు. మహాత్మా గాంధీ, మహాత్మా జోతిరావు పూలే, అంబేద్కర్, నెల్సన్ మండేలా, శ్రీశ్రీ, సినారే, తదితర సామాజిక వైతాళికులను స్మరిస్తూ కవిత్వం రాయడం గొప్ప విషయమన్నారు. సామాజిక చైతన్యమే బాధ్యతగా సామాజిక వివక్షలను రూపుమాపడానికి తన కవిత్వాన్ని ఎంచుకున్నాడన్నారు. చదువులేని సంచార జాతులలో చదువుకున్న మొదటి తరంగా నాగరాజు పైకొచ్చారని ఆయన కవితలు బాల కార్మికలోకం, జోగిని, కార్మికుల దోపిడీ వరకట్న దురాచారాలపై విసిరిన ఈటెలని, పేదవర్గాల గొంతుకగా యడవల్లి కవిత్వం నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో వహీద్ ఖాన్, కల్వకోలు మద్దిలేటి, ముచ్చర్ల దినకర్, గడ్డం మల్లికార్జున్, లలిత, గడ్డంపల్లి భూపాల్ రెడ్డి, పెద్ద మద్దిలేటి, రాజేష్, యాదగిరి, రఘువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-కోడేరు



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-2007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ప్రతి పూర్వ విద్యార్థి తమ సాధక బాధకాలను చెప్పుకుంటూ ఉన్నత లక్ష్యాలను ఎవరెవరు ఏ విధంగా చేరుకున్నారో ప్రతి ఒక్కరు ఉపన్యసిస్తూ తమ తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడంలో ఉపాధ్యాయుల కృషి గణనీయమైనదని ఎల్లప్పటికి గురువులను మరచిపోరాదన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, బాలస్వామి, మురళి మోహన్, శ్రీకాంత్, వెంకటేష్, పాపల్ రాయుడు, శేషయ్య నిర్వాహకులు ఖాదర్ పాషా, ఖలీల్, ప్రదీప్, జగన్, ఖాజా, ఖాసీమ్, శివమ్మా ప్రమీద, సింధూజ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్రం గల్లపట్టి నిలదీసేది గులాబీ జెండానే

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు
- 420 హామీలు ఏమయ్యాయి
- కారు వేగం పెరగడం వల్ల రిపేరుకు వెళ్ళింది
- పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సత్తా చాటాలి



నవతెలంగాణ-కందనూలు

కేంద్రంలో అప్రజాసామ్య పాలన కొనసాగుతున్నదని దానిని గల్లపట్టి అడిగే సత్తా ఒక గులాబీ జెండాకే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర ఉన్న బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలుకు వీలుగాని 420 హామీలు అమలు అయ్యేదాకా కాంగ్రెస్ వెంట పడతామని ఆయన హెచ్చరించారు. ప్రజలు మార్పు కోరుకున్న మాట వాస్తవమేనని అయితే ఆ మార్పులో ప్రజలే మోసపోయారన్నారు. అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అనుకోకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే ప్రజలే తగిన శాస్తి చేస్తారన్నారు. పేదింటి ఆడపడుచు పెళ్లికి తులం బంగారం, రెండు లక్షల రుణమాఫీ, వ్యవసాయ కార్మికులకు రైతు భరోసా, రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరాల్సిందేనన్నారు. రేవంత్ రెడ్డి లాంటి తీస్మార్కాండ్లను అనేకమందిని చూశామన్నారు. యూత్ డిక్లరేషన్‌లో ప్రియాంక గాంధీ నోటి గుండా నిరుద్యోగులకు భృతి ఇస్తామని మాట మార్చారన్నారు. రేపు ప్రియాంక గాంధీ తెలంగాణకు వస్తున్న సందర్భంగా ఆమె ఇచ్చిన మాట ప్రకారం ప్రతి యువకునికి నిరుద్యోగ భృతి ఇవ్వాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. కోటి ఇరవై నాలుగు లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు, ఒక కోటి యాభై లక్షల మందికి ఉచిత విద్యుత్తు ఇచ్చి తీరాల్సిందేనన్నారు. ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కొంతమందికే పరిమితం చేస్తామని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మహాకవి అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ అనే కవితను తెలంగాణ గేయంగా గుర్తించడం సహేతుకమేనన్నారు. కానీ అందులో ఉన్న భావాన్ని తెలుసుకోలేకపోవడం అవివేకమన్నారు. కృష్ణా జలాల పంపిణీ విషయంలో అధికారంలోకి వచ్చిన పాతిక రోజులలోనే కేంద్ర పరిధిలోకి తీసుకురావడం ఎంతవరకు సమంజసమన్నారు. పదేళ్ల కాలంలో అంతకుముందు 14ఏళ్ల ఉద్యమ కాలంలో కారు పెంచిన వేగం వల్లనే సర్వీసింగ్‌కి వళ్లిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు తన సత్తా ఉందని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పదే పదే బొంద పెడతాననడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలోనే ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్న విషయం రేవంత్ రెడ్డికి తెలవదన్నారు. రాష్ట్రంలో కాలి బిందెలు, లంక బిందెలు కేవలం దొంగలకే తెలుస్తాయని అట్లాంటి వృత్తి ఏమైనా రేవంత్ రెడ్డి చేశాడా అని ప్రశ్నించారు. గంజి కేంద్రాలు నడిచిన మహబూబ్‌నగర్ జిల్లాలో గింజలను వేరే దేశాలకు ఉత్పత్తి చేసే స్థాయికి అభివృద్ధి చేశామని రేవంత్ రెడ్డి తెలవదా అన్నారు. గతంలో చేసిన తప్పిదాలను మరోసారి చేయకుండా ప్రజలు కాంగ్రెస్, బీజేపీలను ఓడించి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, జడ్పీ చైర్ పర్సన్, మాజీ జెడ్పి చైర్ పర్సన్ పద్మావతి బంగారయ్య మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్ గౌడ్, రజిని, తదితరులు పాల్గొన్నారు.

దాడులకు భయపడేది లేదు : కేటీఆర్

అచ్చంపేట : అధికారం ఉంది కదా అని విర్రవీగుతూ ఇటుకలతో దాడి చేస్తే దానికి మేము రాళ్లతో దాడి చేసి ప్రతిఘటిస్తామని, నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు. తెలంగాణ నిధులపై పార్లమెంటులో ప్రశ్నించాలంటే రాష్ట్రంలోని పార్లమెంటు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థులను ఎంపీలుగా గెలిపించుకోవాలన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అనుకోకుండా అధికారంలోకి వచ్చిందని, ముఖ్యమంత్రి అభ్యర్థిగా రేవంత్ రెడ్డిని ప్రకటించి ఉంటే కచ్చితంగా నూటికి నూరు శాతం కాంగ్రెస్ ఓటమి చెందేదన్నారు. సాధ్యం కానీ గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యారెంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అధికారులోకి వచ్చి వంద రోజులు అయిన అమలు కాలేదన్నారు. కుటుంబంలో ప్రతి మహిళకు నెలకు 2,500 చెల్లిస్తామని చెప్పారు. దీని కోసం రాష్ట్రంలో ఒక కోటి 65 లక్షల మహిళలు ఎదురుచూస్తున్నారన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి బీజేపీ జాతీయ హోదా ఇవ్వలేదన్నారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రానికి జాతీయ హోదా కల్పించారని మండిపడ్డారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో గులాబీ పార్టీకి పట్టంకటాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో గెలుపు ఓటములు సహజం. ప్రజా ఉద్యమాలకు ఎవరు దూరం చేయలేరన్నారు. ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపైన పోరాటాలు చేస్తూనే ఉంటానన్నారు. నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు తీసుకొస్తే దాని రద్దు చేయడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శాంతకుమారి, మార్కెట్ చైర్మన్ బి.అరుణ, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, పదరా జెడ్పీటీసీ సభ్యుడు రాంబాబు నాయక్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెండింగ్ రుణాలు విడుదల చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-కందనూలు



ఎస్సీ కార్పొరేషన్‌లో పెండింగ్‌లో ఉన్న రుణాలు వెంటనే విడుదల చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 6 సంవత్సరం నుండి కార్పొరేషన్ రుణాలు ఇప్పటివరకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులందరికీ ఇబ్బందులు ఏర్పడుతుందని, దీని వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం దళితబంధు పేరుతో ఎస్సీ కార్పొరేషన్ రుణాలని పెండింగ్‌లో ఉంచి సాంక్షన్ అయిన ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని యూనిట్లు గ్రౌండింగ్ పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో అంటరానితనం రూపుమాపడానికి 12:35 జీవో ప్రకారం ప్రతి దళిత వాడకు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని జీవోలు చెబుతున్న ఎక్కడ అమలు కావడం లేదన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం లేదని, మండలంలోని తహసీల్దార్, ఎస్సై, ఎంపీడీవో, మహిళా సంఘం అధికారులతో ప్రతినెల 30న పౌర హక్కుల దినం నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, నందిపేట భాస్కర్, జగన్, వంకేశ్వరం, ప్రణయ్ పాల్గొన్నారు.

ప్రతిభ కనపర్చిన కందనూలు క్రీడాకారులు



నవతెలంగాణ-కందనూలు

హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్ కొల్లూరు లోని గార్డియమ్ స్పోర్టోపియ స్కూల్‌లో తెలంగాణ స్టేట్ ఛాంపియన్ షిప్స్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఇద్దరు కందనూలు క్రీడాకారులు ప్రతిభ కనపరిచారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్టేట్ 400మీటర్ల ఛాంపియన్ షిప్స్ పోటీలో అండర్-16 బాలికల విభాగంలో రత్లావత్ కీర్తన 400 మీటర్ల పరుపు పందెంలో బంగారు పతకాన్ని సాధించారు. అలాగే అండర్-16 బాలికల విభాగంలో నక్షత్ర 400మీటర్ల పరుగు పందెంలో మూడవ బహుమతి సాధించారు. ప్రతిభ కనబరిచిన ఇద్దరు క్రీడాకారులకు గార్డియమ్ స్కూల్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ కీర్తి రెడ్డి తరపున మొదటి బహుమతి రూ.3వేలు, మూడవ బహుమతి వెయ్యి రూపాయ లు, ప్రశంస పత్రాలు అందజేశారు. క్రీడాకారులు ప్రతిభ కనబరిచినందుకు కోచ్ పరశురాముడును అభినందించారు. ప్రెసిడెంట్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ 400మీటర్లు ఛాంపి యన్ షిప్ పోటీల్లో మన జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేసి కందనూలుకు రెండు పతకాలు సాధించినందుకు క్రీడాకారులకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియే షన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు, సభ్యులు శివకుమార్, శ్రీకాంత్, శేఖర్, హైమావతి, విష్ణు, క్రీడాకారుల తల్లిదండ్రులు, మాజీ క్రీడాకారులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులను అభినందించారు.

ప్రజా సంఘాలు బలంగా ఉంటే ప్రజల సమస్యల పరిష్కారం అవుతాయి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ

నవతెలంగాణ-కందనూలు



ప్రజా సంఘాలు బలంగా ఉంటే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ అన్నారు. ఆదివారం మారడు శివశంకర్ అధ్యక్షతన సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల నిర్మాణ బాధ్యుల సమావేశం జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్‌లో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం ప్రజా సంఘాల పాత్ర వహించాలన్నారు. బీసీ హక్కుల సాధన కోసం బీసీ కులగనన కోసం పోరాటం చేయాలన్నారు. ప్రజా కళాకారుల ఉద్యోగాలు కోసం ఉద్యమించాలన్నారు. రైతు సంఘం నాయకులు రైతుల పక్షాన వారు పండించిన పంటకు గిట్టుధర కల్పించాలని పోరాటాలు చేయాలన్నారు. యువజన సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మహిళా సంఘం నాయకులు నిత్యం మహిళలపై దాడులు మహిళల కోసం రిజర్వేషన్‌ను అమలు చేయాలన్నారు. దళిత హక్కుల సాధన కోసం నిరంతరం దళితుల సమస్యల మీద ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారన్నారు. ఎస్సీ యువతకు సబ్సిడీలోన్లు, ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్ జి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.నరసింహ, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి పి.విజయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.ఏసయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.కృష్ణాజి, డి.బాలమురళి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శు కే.వెంకటమ్మ , ఆర్.ఇంద్రమ్మ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి బి.లక్ష్మీపతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు గౌడ్, ప్రేమ్‌కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, బాలపీరు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, బుల్లెద్దుల శ్రీనివాసులు, శివకృష్ణ, పర్వతాలు, డి.వెంకట్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా మల్లురవిని ప్రకటించాలి

- మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముచ్చపోతు శంకర్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



కొడంగల్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థిగా వంశీచందర్ రెడ్డి ప్రకటించినట్లుగా ఏఐసీసీ ఉపాధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముచ్చపోతు శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి అధికారం చేపట్టడానికి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు కావడానికి, ముఖ్యమంత్రి కావడానికి అత్యంత కీలకంగా పనిచేసిన ప్రజల మనిషి డాక్టర్ మల్లు రవి అన్నారు. ప్రస్తుతం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ అత్యంత సీట్లు గెలవడంలో కూడా డాక్టర్ మల్లురవి కీలక పాత్ర పోషించారన్నారు. అందువల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డాక్టర్ మల్లు రవి ఇటీవలే కాలంలో ఢిల్లీలో అధికార ప్రతినిధి పదవి రాజీనామా ఆమోదించి నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మారేడు యాదగిరి, జిల్లా సలహాదారు తలారి లక్ష్మణస్వామి, పెద్దకొత్తపల్లి మండలం అధ్యక్షులు బండి సుబ్బయ్య, కార్యదర్శి జెట్టి భగవంతు. తదితరులు పాల్గొన్నారు.



స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తెలకపల్లి

తమ స్నేహితుడు మరణించినా అతని కుటుంబానికి మేమున్నామంటూ 2000 సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి స్నేహితులు రూ.65వేలు ఆర్థిక సహాయం చేసి హౌధర్యాన్ని చాటుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కారువంగ గ్రామానికి చెందిన సామ శంకరయ్య ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో అతనితోపాటు చదువుకున్న అచ్చంపేట పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివిన అతని పదో తరగతి తోటి స్నేహితులు సామ శంకరయ్య మరణించిన విషయం తెలుసుకొని మిత్రులు అందరూ కలిసి రూ.65వేలు పోగు చేసి ఆదివారం కారువంగ గ్రామానికి చేరుకుని మిత్రుడి భార్య బాలచంద్రమ్మకు అందజేశారు. తమ స్నేహితుడు మరణించినా మేమున్నామంటూ ఆర్థిక సహాయం చేసి ఆదుకోవడంతో శంకరయ్య కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం చేసిన స్నేహితులను గ్రామ ప్రజలు అభినందించారు.

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

కందనూలు : టీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఉద్యోగుల సమస్యల గురించి సమావేశంలో చర్చించారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.చిట్టిబాబు ఉపాధ్యక్షులుగా నారాయణ, డీబీ.స్వామి, ట్రెజరర్‌గా జంగయ్య, సలహాదారులుగా శ్రీనివాసులు, కార్యదర్శిగా ప్రభాకర్, ఎం.నిరంజన్, టీఎస్.నారాయణ, కార్యవర్గ సభ్యులుగా ఎల్లోవర్ధన్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

దీపికకు కన్సోలేషన్ బహుమతి



పెద్దకొత్తపల్లి : జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కవితల పోటీలో మండల పరిధిలోని వెన్నచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దీపికకు కన్సోలేషన్ బహుమతి గెలుపొందిదని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వద్దు అనే అంశంపై దీపిక కవిత రాసి, వినిపించిందన్నారు. ఇంతటి చక్కటి నైపుణ్యానికి తోడ్పాటు అందించిన గైడ్ టీచర్ రాజశేఖర్ రావును జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, డీఈఓ ప్రత్యేకంగా అభినందించారు.

రోడ్డ పునరుద్ధరణ



పెంట్లవెల్లి : మండల కేంద్రంలో ఆదివారం రోడ్ల మరమ్మత్తు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ పెంట్లవెల్లి నుండి కొల్లాపూర్ వెళ్లే రహదారిలో పెంట్లవెల్లి పరిసర గ్రామాల్లో ఉండే గుంతల వలన వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని, పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారుల ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని గుంతలు పూడ్చి రోడ్లను పునరుద్ధరణ చేసి అందంగా తీర్చి దిద్దుతామని వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని, సమస్యలను తమ దృష్టికి తేస్తే తక్షణమే పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు.

అపూర్వ సమ్మేళనం

- 25 ఏండ్లకు ఏకమైన బాల్య మిత్రులు

బిజినేపల్లి : ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ ఒడిలో ఒక్కటై చదువుకున్న బడిలో 25ఏండ్లకు పూర్వ విద్యార్థులంతా ఒక్కటైన అపూర్వ సమ్మేళనం అద్యంతం ఆనందభాష్పాలతో కొనసాగింది. మండలంలోని పాలెంలోని తోటపల్లి సుబ్రమణ్యం(సుబ్బయ్య) మెమోరియల్ హైస్కూల్లో 1997-98 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి తమకు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు, జగన్నాథ్ రెడ్డి, కుసుమలత, రామయ్య, ఉపాధ్యాయుడు గోపాలస్వామి, పూర్వ విద్యార్థులు గంగు ప్రవీణ్, బాలచెన్నయ్య, మల్లేష్ గౌడ్, రామచంద్రయ్య, విజయభాస్కర్, రాజు గౌడ్, రామస్వామి, శ్రీనివాసులు, చందు, నాగరాజు, జాకీర్, శేఖర్, నిజాముద్దీన్, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.



డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నారాయణపేటటౌన్ : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం డైరీ, క్యాలెండర్ ను ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కాశప్ప వికలాంగుల సమ స్యలను ఎమ్మెల్యేకు వివరించారు. గత మూడు సంవత్సరాల నుంచి వికలాంగుల వివాహ ప్రోత్సా హకం కోసం 40 మంది దరఖాస్తు చేసుకొని మూడు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని, వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరారు. అర్హులైన వికలాంగులకు ట్రయాంగిల్ వాహనాలను పంపిణీ చేయాలని కోరారు. స్వయం ఉపాధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, నారాయణపేట మండల అధ్యక్షులు ఖతల్ ఉపాధ్యక్షులు బాబు, ధన్వాడ మండల నాయకులు పెంటయ్య, రంగయ్య, మాగనూరు మండల అధ్యక్షులు బాబు, కార్యదర్శి రవి, కృష్ణ మండలాధ్యక్షులు కృష్ణ నారాయణపేట పట్టణ కార్యదర్శి బాల్‌రాజ్, కోశాధికారి నారాయణరెడ్డి దామరగిద్ద మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆహ్వాన పత్రిక అందజేత



ఊట్కూర్ : మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్‌గౌడ్ వివాహానికి రావాలని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీధర్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కాంగ్రెస్ మండల నాయకులు వెంకటేష్‌గౌడ్ కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ మండల కాంగ్రెస్ నాయ కులు లింగం లక్ష్మి కాంత్ రెడ్డి , రవికుమార్ , మక్తల్ కాంగ్రెస్‌నాయకులు గవినోల బాలకృష్ణారెడ్డి , గవినోల గోపాల్ రెడ్డి, అమరచింత కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయూబ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

'హరితహారం'అభాసుపాలు..!

- మొక్కలు నాటడంపై ఉన్న శ్రద్ధ.. సంరక్షణపై లేదు
- పట్టించుకోని పంచాయతీలు, ఉపాధి హామీ సిబ్బంది
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

నర్వ : రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం హరితహారం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. మొక్కలను మొక్క దశ నుంచి ఐదు సంవత్సరాల వరకు పెంచే ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది. మొలక దశ నుంచి నాటే దశ వచ్చేంత వరకు ఒక్కొక్క మొక్కకు దాదాపు రూ. 50లు ఖర్చు అవుతుంది. గ్రామాలలోని నర్సరీలలో మొక్కలను పెంచి వర్ష కాలంలో నాటడం జరుగుతుంది. నర్సరీలలో పనిచేసే వన సేవకుల జీతాలు, పంచాయితీల ద్వారా మొక్కలకు నీరు అందించే కూలీల ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. ఇంత ఖర్చులు చేసినా నాటిన మొక్కల్లో 50 శాతం కూడా మనుగడలో కనిపించని పరిస్థితి నెలకొంది. ఇక ఉన్నవాటికి వేసవి వచ్చిందంటే చాలు రక్షణ లేకుండా పోతోంది. ముఖ్యంగా రోడ్ల పొడవునా , పొలాలు ఉన్న రైతులు ముళ్ళ పొదలను, చెత్తాచెదారాన్ని కాల్చడం కోసమని నిప్పు అంటిస్తుంటారు. ఈ క్రమంలో రహదారులకు ఇరువైపులా ఏపుగా పెరిగిన మొక్కలు సైతం అగ్నికి ఆహుతి అవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో హరితహారం అభాసు పాలవుతోంది. ప్రతి ఏటా లక్ష్యం మేర హరితహారం మొక్క లు నాటుతున్నా.. వాటి సంరక్షణ మాత్రం గాలికొదిలేస్తున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్లకు, తారు రోడ్లకు ఇరువైపులా వేల సంఖ్యలో మొక్కలు నాటుతున్నా.. వాటి సంరక్షణ బాధ్యతలు మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు





లేకపోలేదు. రోడ్లకు ఇరువైపులా గడ్డి ఏపుగా పెరగడంతో వేసవిలో అవి ఎండిపోవడం జరుగతుంది. ఆకతాయిలు ఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో హరితహారం మొక్కలు కూడా కాలిపోతున్నాయి. అయినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

ప్రతిఏటా అవెన్యూప్లాంటేషన్..

హరితహారంలో భాగంగా అవెన్యూప్లాంటేషన్ పేరిట ప్రతి సంవత్సరం ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్లతో పాటు తార్‌రోడ్లకు ఇరువైపులా వేల మొక్కలు నాటారు. ఈ ఏడు వర్షాకాలంలో ఒక్క నర్వ మండలంలోని రాయికోడ్, పాతర్చేడ్,లంకాల్, రాంపూర్, యాంకీ, నాగిరెడ్డి పల్లి, ఉందెకోడు, సీపూర్, కల్వాల్ తదితర గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా వేల మొక్కలు నాటారు. వాటి సంరక్షణ పట్టించుకోలేదు.మొక్కల చుట్టూ ఏపుగా గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగాయి. వాటిని తొలగించకపోవడం, హరితహారం మొక్కలకు నీరు పోయడం వంటివి చేపట్టకపోవడం గమనార్హం

కాలిన మొక్కలు..

అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటడం తరువాత పట్టించుకోకపోవడం అధికారులకు పరిపాటిగా మారింది. మొక్కల చుట్టు పెరిగిన గడ్డికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఈ కారణంగా హరితహారం మొక్కలు కూడా కాలిపోతున్నాయి. ఇటీవల రాయికోడు, పాతర్ చేడ్, నర్వ తదితర గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న మొక్కలు కాలిపోయాయి. ఇంతకు ముందు కూడా మండలంలోని సీపూర్, కల్వాల తదితర గ్రామాల్లో మొక్కలు కాలిపోయాయి. ఇలా ప్రతి ఏటా జరుగుతున్నా.. అధికారులు, పంచాయతీలు గానీ పట్టించుకోకపోవడం కొసమెరుపు. మరి కొన్ని గ్రామాల్లో గడ్డి తొలగించినా మొక్కలకు నీరు పెట్టకపోవడంతో అవి ఎండిపోతున్నాయి. అయితే మొక్కల సంరక్షణ బాధ్యత మీదంటే మీదని అటు పంచాయతీలు ఇటు ఉపాధి హామీ సిబ్బంది ఒకరిపై ఒకరూ నెట్టుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో పంచాయతీ సిబ్బంది, అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

క్రిష్ణా : మండలకేంద్రంలో ఆయా గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సోమవారం కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దార్ దయాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి సంబంధించిన 121 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రైతు వేదిక భవనంలో పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతున్నట్లు తెలిపారు . అర్హులైన ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేటి ధర్నాను .. విజయవంతం చేయండి

నారాయణపేటటౌన్ : అంగన్‌వాడీ హెల్పర్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శశికళ, సీఐటీయూ జిల్లా నాయకులు జీ.వెంకట్రామరెడ్డి, బాల్‌రామ్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు . ఐసీడీఎస్ పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ హెల్పర్లకు పాత పద్ధతి మాదిరిగానే పదవ తరగతి విద్యార్హతతో పదోన్నతి కల్పించాలని, పదోన్నతి వయస్సు 50 సంవత్స రాలకు పెంచాలని నారాయణపేట జిల్లా కేంద్రం లోని మున్సిపల్ పార్క్ దగ్గర నిర్వహిస్తున్న ఈ ధర్నాకు జిల్లా నలుమూల నుంచి అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

మెగా వైద్య శిబిరం విజయవంతం



ఊట్కూర్ : మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విశ్వనాథ్ గీత పి ఎస్ సి ఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, ఊట్కూర్ మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి , లింగం , రవికుమార్ , ఓబ్లాపూర్ వెంకటేష్ గౌడ్ , ఊట్కూర్ ఎంపీటీసీ హనుమంతు , ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, వైద్య శిబిరం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ పర్యటనను జయప్రదం చేయండి

- బీఎస్పీ సీనియర్ నాయకులు బండారి రాజు

గట్టు : రాజ్యాంగాన్ని రక్షించాలి.. జన్వాడ దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న కార్యక్రమానికి విచ్చేయుచున్న రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యటన విజయవంతం చేయాలని గట్టు మండల బీఎస్పీ సీనియర్ నాయకులు బండారి రాజు కోరారు. సోమవారం గద్వాల్ లో సీఎస్ఐవో ఫంక్షన్‌హాల్ జమ్మిచేడులో జరిగే సభకు క్రైస్తవులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన జరగాలని, మతకల్లోలాలు, కుల కల్లోహాలు జరగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన జరగాలనే ఉద్దేశంతో గద్వాల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయనున్న రాజ్యాంగాన్ని రక్షించాలి.. జన్వాడ దోషులను లను శిక్షించాలనే కార్యక్రమాన్ని ఈ నెల 26 వ తేదీన గద్వాల లో మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీ.ఎస్.పీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాలు రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సిద్ధమై నేటి కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు.

నేడు రైల్వే అండర్ బ్రిడ్జీ ప్రారంభం

క్రిష్ణా : మండల కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జీని సోమవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభిస్తారని ఆదివారం రైల్వే అధికారులు టికెట్ ట్రావెలింగ్ ఇన్స్పెక్టర్ ఎన్బి గోపాల్ తెలిపారు. కృష్ణ మండల కేంద్రం సమీపంలో ఉన్న కృష్ణ-తంగిడి రైల్వే అండర్ బ్రిడ్జీని సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమృత్ భారత్ స్టేషన్ స్కీంలో భాగంగా వర్చువల్ గా ప్రారంభిస్తారని, తంగడిగిశివారులో ఉన్న తంగిడి- కున్సి అండర్ బ్రిడ్జ్ శంకుస్థాపన పనులను ప్రారంభిస్తారని కృష్ణ రైల్వే అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు రైల్వే అధి కారులు అసిస్టెంట్ డివిజన్ ఇంజినీరింగ్ శ్రీధర్ బాబు హాజరవుతారని తెలిపారు.

దశలవారీగా గ్రామాల అభివృద్ధి

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్‌రెడ్డి

ఊట్కూర్ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దశలవారీగా గ్రామాలు అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాగిరెడ్డిపల్లిలో సీసీరోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రెండు గ్యారెంటీలను అమలు చేసిందని, త్వరలో మరో రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజల ఇబ్బందులు గుర్తించి వాటి పరిష్కారం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామస్తులు కలిసిమెలిసి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలీమ్ అర్ఫత్ స్థానిక కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు





ముగిసిన మీ సేవ పరీక్ష

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మీ సేవ కొత్త ఫ్రాంచైజీ పోస్ట్ కోసం నిర్వహించిన పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 334 మంది అభ్యర్థులకు 315 మంది హాజరు కాగా 19 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

రాజీమార్గం.. రాజమార్గం : ఎస్పీ



నారాయణపేటటౌన్: రాజీమార్గమే రాజమార్గమని యోగేష్‌గౌతవమ్ అన్నారు. మార్చి 9వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దు ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడు కలిసి మెలిసి ఉండాలని ఎస్పీ సూచించారు. వివాదాలు అనేవి పెంచుకోవాలను కుంటే జీవితకాలం కొనసాగుతాయని, ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని అన్నారు. రాజీమార్గమే రాజమార్గమని అన్నారు. మార్చి 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేశారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చి 9న నారాయణపేట, కోస్గి కోర్టు లలో నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటా రని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తదితర కేసుల్లో రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని అన్నారు.ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు , నేరస్తులు తమ ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్ ప్రదేశంలో హాజరుకావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.

కోళ్ల పందెం స్థావరంపై.. టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

ఊట్కూర్ : కోళ్ల పందెం స్థావరంపై.. ట్రాస్స్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసిన సంఘటన కాత్రపల్లి గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ లాల్ సింగ్ తెలిపిన వివరాలు ప్రకారం .. మక్తల్ మండలం, కత్రేవుపల్లి గ్రామ శివారులో శనివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఏడుగురు వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకొని కోడి పందాలు ఆడుతుండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి 04 కోడిపుంజులను, 09 కోళ్ల కత్తులను, 7 సెల్ ఫోన్లను, 07 బైకులను, రూ.7,700/-లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో ఈ గోవర్ధన్ గౌడ్ , పంచలింగాల, జీ. శివన్న, కొండ దొడ్డి, బీ. నరసిం హులు, భూత్పూర్, పీ. చెన్నప్ప కాత్రేవుపల్లి, జీ. వెంకటేష్ పులిమామిడి, జి రమేష్ పులిమామిడి, ఎండీ లియాకత్ అలీ మక్తల్, వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు మక్తల్ హెడ్ కానిస్టేబుల్ లాల్ సింగ్ తెలిపారు.



తిమ్మప్ప ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలం లోకాయపల్లి ఎక్లాస్ పూర్ గ్రామంలో వెలసిన తిమ్మప్పస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి తిమ్మప్పస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయ ధర్మ కర్త మాణిక్ శాస్త్రీ పూర్ణ కుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.అనంతరం వేదపండితుల ఆశీర్వచనలతో పాటు పూలమాల, శాలువాతో ఎమ్మెల్యేను సత్కరించి తీర్థప్రసాదాలను అందచేశారు. కీ.శే. మోహన్‌లాల్ లాహోటి జ్ఞాపకార్థంతో జాతరకు వచ్చే భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంతో పాటు భక్తుల దాహర్తి తీర్చేందుకు ప్రభావతి దేవి గిరీష్ లాహోటి జ్ఞాపకార్థంతో ఏర్పాటు చేసిన తాగునీటి కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్, కౌన్సిలర్ ఎండీ.సలీం, శ్రీనివాస్ లాహోటి , కాత్రా గడ్డ విజయకుమార్, మాజీ సర్పంచ్ జమున బాయ్, ఎంపీటీసీ రాం రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు సాయినాథ్ , రవి గౌడ్, జనార్ధన్ కాంగ్రెస్ నాయకులు సదాశివా రెడ్డి, మనోహర్ ప్రసాద్ గౌడ్, వకీల్ సంతోష్, భాస్కర్ రెడ్డి, ఉశప్ప, ఆనంద్, బోయ శరణప్ప, అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి ఎంపిక పట్ల హర్షం

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు



గట్టు : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం హర్షనీయమని జాతీయ కాంగ్రెస్ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రవి నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.40ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా పేరుగాంచిన చిన్నారెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాబినెట్ హెూదాతో కూడిన సముచిత స్థానాన్ని కల్పించి గౌరవించారని అన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియా మకం కావడం అభివృద్ధికి తోడ్పాటు నిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం : టీఎస్ యూటీఎఫ్



నారాయణపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నారాయణ పేట జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కే. శివ రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కే.రవి కుమార్, సింహాచలం , రాష్ట్ర మాజీ కోశాధికారి ఎస్.కిష్టయ్యలు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రభుత్వ విద్యారంగ,ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. సమస్యలు పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయన్నారు. గత 9 సంవత్సరాలుగా పదోన్నతులు లేవు, 6 సంవత్సరాలుగా బదిలీలు లేక ప్రభుత్వ విద్యారంగం కుదేలయిందని, 317 జీవో ద్వారా ఉపాధ్యాయుల కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక పాఠశాలల నిర్వహణ కష్టంగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వంవిద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రకరించి ఎన్నికల ముందిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. మెనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు చేయాలని, 317 సమస్యలపై సబ్ కమిటీని ఆహ్వానిస్తున్నామని, ఉపాధ్యాయుల ఖాళీలను, టీఆర్‌టీ ద్వారా భర్తీ చేసి విద్యారంగంలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని అన్నారు. ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలన్నారు. నూతన పీఆర్‌సీ రిపోర్టును తొందరగా తెప్పించుకొని ఉపాధ్యాయుల వేతన స్కేల్స్ మధ్య అంతరాలను తొలగించాలన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వేణుగోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి, కోశాధికారి కే భీమయ్య జిల్లా కార్యదర్శులు వెంకట్ నాయక్, కృష్ణగౌడ్, శివరాజ్, రవికుమార్, రాములు నాయక్, వివిధ మండలాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, నాగరాజ్, గంగాధర్, సాయప్ప, గౌరప్ప, నార్యానాయక్, వినోద్, సూర్యకాంతం, నగేష్, రాంనాథ్ పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులను ఓడించేందుకు ఏకమవుదాం

- డివిజన్ నాయకులు వెంకట్ రెడ్డి, సిద్దు



ఊట్కూర్ : నియంతృత్వ, మతోన్మా ద , ఫా సిస్ట్ శక్తులను ఓడించడానికి ఐక్యం కావాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు వెంకట్ రెడ్డి, సిద్దు అన్నారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్, పార్టీ యూనిటీ మహాసభ మార్చి 3,4,5 న ఖమ్మంలో జరగనున్న సందర్భంగా మండలంలోని బిజ్వార్ గ్రామంలోని శ్రామిక భవన్ ఆవరణలో ఆదివారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కార్యకర్తల సాధారణ సమా వేశంలో ఆ పార్టీ డివిజన్ నాయకులు వెంకట్ రెడ్డి, సిద్దు, మండల నాయకులు పీ నరసింహ, సీ. తిరుపతి మాట్లాడుతూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, పీసీసీ సీపీఐ (ఎంఎల్), సీపీఐ (ఎంఎల్) ఆర్.ఐ మూడు విప్లవ కమ్యూని స్టు పార్టీలు ఏకమై యూనిటీగా యూనిటీ మహాసభ నిర్వహించ తలపెట్టాయని పేర్కొన్నారు. దేశంలో ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ వర్గం, స్వదేశీ బడా భూజా వర్గం ద్వారా సామ్రాజ్యవాదుల వారి అణిచివేత, దోపిడీ విధానాలు, ఉత్పత్తి విధానంలో వస్తున్న మార్పులు వచ్చాయన్నారు.మూలధనం సాంకేతిక మార్కెట్లు కీలకమైన లాభాలకు సాయపడుతున్నదని, సామ్రాజ్య వాదులతో భాగస్వాములుగా ఉన్న బూర్జువాలు సాధారణ పరిస్థితిలో సామ్రాజ్యవాద ప్రయోజనాలకు లోబడి ఉన్నా యని పేర్కొన్నారు. దోపిడీ బహిరంగంగా కొనసాగుతూనే ఉన్నదని ఆరోపించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అద్భుతమైన సమర్థవంతమైన ఇండియాను అందించడం అంటే రాముడికి మందిరం కట్టడమే పరమావధి భావించిందని అన్నారు. దేశంలో ఒకవైపు సామాన్య ప్రజానీకానికి కనీసం నివాస గృహలు లేక ఆరుపేట జీవనం కొనసాగిస్తా ఉన్నారని, అందుకు మోడీ మౌనమే.. రాజకీయ లబ్ది కోసమే రామలయ నిర్మాణాలు చేసినట్లు తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ లబ్ది పొందవచ్చునని అంచనాల ఉన్నదని, గత పది సంవత్సరాల మోడీ పాలన ప్రజలకు నమ్మకద్రోహమేనని అన్నారు. రాజ్యాంగం ద్వారా రాష్ట్రాలకు ప్రజలకు సంక్రమించిన ఫెడరల్ హక్కులను కాల రాస్తున్నదని, సీబీఐ ,ఈ డీ, ఐటీ తదితర సంస్థల ద్వారా దాడులు చేస్తూనే ఉన్నదన్నారు. అఖిల భారత స్థాయిలో ఒక బలమైన హిందుత్వ, ఫాసిస్టు శక్తులు ఎదుర్కొనాలంటే ఐక్య పార్టీ అవసరం ఎంతైనా ఉందని , ఇందులో భాగంగా మూడు కమ్యూనిస్టు విప్లవ సంస్థలు ఐక్యత మహాసభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం పట్టణంలో మార్చ్ 3,4,5న భారీ బహిరంగ సభ ప్రజా ప్రదర్శన, ఐక్యత మహాసభకు ప్రజలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ఉద్యమాలు నిర్మాణం చేసేందుకు విప్లవ శక్తులు ఐక్యమే ముందుకు రావాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదారం నరసింహులు, లొట్టి గోవిందు, లక్ష్మణ్ , తిరుమలేష్ , రాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.